విధులకు ఆటంకం కల్పించిన వారికి జైలు, జరిమానా

నూజివీడు: ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి ఏర్పాటు చేసుకున్న దుకాణాన్ని తొలగిస్తున్న గ్రామాధికారుల విధులను అడ్డుకున్న నేరానికి కృష్ణా జిల్లా బాపులపాడు మండలం అంపాపురానికి చెందిన కందుకూరి శ్రీధర్‌కు నెలరోజుల జైలుశిక్ష, రూ.3 వేల జరిమానా విధిస్తూ నూజివీడు స్పెషల్ మెజిస్ట్రేట్ వేల్పుల కృష్ణమూర్తి తీర్పును వెలువరించారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు.. అంపాపురంలోని సర్వే నంబరు 294/2లోని రెండు సెంట్ల ప్రభుత్వ స్థలాన్ని శ్రీధర్ అక్రమంగా ఆక్రమించి బడ్డీకొట్టు నిర్వహిస్తున్నాడు. ఆ బడ్డీకొట్టును తొలగించమని గ్రామాధికారులు శ్రీధర్‌కు పలుమార్లు చెప్పినా వినలేదు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 2020 ఏప్రిల్ 29న గ్రామ కార్యదర్శి పెరవలి కోటిలింగమ్మ, ఇతర సిబ్బంది ఆక్రమణను తొలగిస్తుండగా శ్రీధర్ వారిని అడ్డుకున్నాడు. దీనిపై కోర్టులో కేసు వేయగా విచారణ అనంతరం నిందితుడికి జైలుశిక్ష, జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

కోడి పందేల బరి ధ్వంసం

నూజివీడు: పట్టణ పరిధిలోని గొడుగువారిగూడెంలో కోడిపందేల బరి చుట్టూ ఏర్పాటు చేసిన ఫెన్సింగ్‌ను పట్టణ సీఐ పి. సత్యశ్రీనివాస్, తహసీల్దార్ బీవీ సుబ్బారావు ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం తొలగించారు. కోడి పందేలను నిర్వహించొద్దని పందేల నిర్వాహకులకు నోటీసులు అందజేశారు.

● ఆగిరిపల్లి: కోడి పందేలు, జూదం నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దారు పీఎస్వీ ప్రసాద్ హెచ్చరించారు. చిన్నాగిరిపల్లిలో ఏర్పాటు చేస్తున్న కోడిపందేల బరులను శుక్రవారం తహసీల్దారు ప్రసాద్, ఎస్సై శుభశేఖర్ ఆధ్వర్యంలో సిబ్బంది ధ్వంసం చేశారు.

క్రమశిక్షణతోనే ఉన్నత స్థానం

నూజివీడు: క్రమశిక్షణతో విద్యనభ్యసించడం ద్వారా ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని విశ్రాంత ఉపాధ్యాయుడు సుభాష్ చంద్రబోస్ అన్నారు. గొల్లపల్లి హైస్కూల్లోని పదో తరగతి విద్యార్థులకు శుక్రవారం మోటివేషన్ తరగతి నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని నిర్దేశించుకొని దాని సాధనకు కృషి చేయాలన్నారు. హెచ్ఎం పొట్లూరి రాధికారాణి, ఎస్ఎంసీ చైర్మన్ బావిశెట్టి వీరయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● భక్తిశ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి పూజలు


నెమలిలో ఉత్తరద్వారం నుంచి దర్శనం ఇచ్చిన వేణుగోపాలస్వామి


ఉత్తర ద్వారంలో దర్శనమిచ్చిన శోభనాచల వ్యాఘ్రలక్ష్మీనరసింహుడు


గంపలగూడెం సీతారామచంద్రస్వామి ఆలయంలో స్వామి దర్శనం కోసం బారులు తీరిన భక్తులు


నూజివీడులోని వేంకటేశ్వరస్వామి కోవెల వద్ద బారులు తీరిన భక్తులు


తిరువూరులో ఉత్తర ద్వారదర్శనం చేసుకుంటున్న భక్తులు


తూర్పు ఇబ్రహీంపట్నం రామాలయం వద్ద పూజలు చేస్తున్న భక్తులు


విస్సన్నపేటలో పూజలు

ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని తిరువూరు, మైలవరం, నూజివీడు నియోజకవర్గ ప్రజలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. తెల్లవారుఝాము నుంచే దేవాలయాల్లో ఉత్తర ద్వారదర్శనం కోసం భక్తులు బారులు తీరారు. ఆలయాల్లో విష్ణు సహస్ర నామ పారాయణం, లలిత సహస్రనామ పారాయణం, విశేష పూజలు జరిగాయి. పలు దేవాలయాల్లోని ఉత్సవ మూర్తులను గరుడవాహనంపై ఉంచి నగరోత్సవం జరిపారు. దేవాలయాల్లో భక్తులకు అసౌకర్యం కలుగకుండా దేవాలయాల అధికారులు ఏర్పాట్లు చేశారు.

– తిరువూరు/మైలవరం/నూజివీడు

నేడు తాత్కాలిక దుకాణాల ఏర్పాటుకు వేలం

ముసునూరు: బలివేలో మహా శివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 24 నుంచి 28 వరకు నిర్వహించనున్న బలే రామలింగేశ్వర స్వామి మహోత్సవాల్లో తాత్కాలిక దుకాణాలు ఏర్పాటుకు శనివారం ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం నిర్వహిస్తామని ఆలయ ఈఓ పామర్తి సీతారామయ్య తెలిపారు. ఆసక్తిగల వారు దుకాణ స్థలాల కోసం రూ.50 వేలు, కొబ్బరి చిప్పల సేకరణకు రూ.20 వేలు ధరావతు చెల్లించి పాల్గొనవచ్చన్నారు.

ఆరుగురు జూదరుల అరెస్ట్

చాట్రాయి: నరసింహారావుపాలెం గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఆరుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ 5,840 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

సమన్వయంతో పనిచేయాలి



ముసునూరు: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రజల సమస్యలు పరిష్కరించాలని పలువురు పేర్కొన్నారు. ఎంపీడీఓ జి.రాణి ఆధ్వర్యంలో ఎంపీపీ కొండా దుర్గాభవాని అధ్యక్షతన శుక్రవారం మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీపీ, వైస్ ఎంపీపీ రాజానాయన, జెడ్పీటీసీ డాక్టర్ వరికూటి ప్రతాప్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పట్ల అధికారులు, ఉద్యోగుల పద్ధతిపై అసహనం వ్యక్తం చేశారు. సర్పంచ్‌ల పట్ల పంచాయతీ కార్యదర్శులు వ్యవహరిస్తున్న తీరును తీవ్రంగా తప్పుపట్టారు. వివిధ శాఖల అధికారులు తమ శాఖల పనితీరుపై నివేదికలు సమర్పించారు. మాజీ ఎంపీపీ ఆర్ కృష్ణకుమారి, తహసీల్దార్ పురుషోత్తమశర్మ, ఈఓపీఆర్డీ సత్యనారాయణ, ఎంఈఓ సుబ్బారావు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

మోదీ పాలనలో పెరుగుతున్న అసమానతలు

సీపీఐ (ఎంఎల్) లిబరేషన్

చాట్రాయి: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాలనలో కార్మికులు దోపిడీకి గురవుతున్నారని సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డి. హరనాథ్ విమర్శించారు. చాట్రాయిలో నూతన మండల కమిటీ శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కార్మిక శక్తిని తగ్గించే దిశగా ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నారని, సామాజిక రక్షణను గాలికి వదిలేస్తున్నారని, పేదరికం, ఆకలి అసమానతలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయలేక చేతులెత్తేసిందని జిల్లా కార్యదర్శి దుర్గం పుల్లారావు ఆరోపించారు. అనంతరం మండల కార్యదర్శిగా కలపాల వెంకటేశ్వరావు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు చాట్ల బాబూరావు పాల్గొన్నారు.

కె.తాడేపల్లిలో కోడి పందేల పంచాయితీ

- సొంత సామాజిక వర్గం వైపు ప్రజాప్రతినిధి
- కోర్టును ఆశ్రయించిన మరో వర్గం
- పందేల నిర్వహణకు సిద్ధమైన బరులు


కొత్తూరు తాడేపల్లి సమీపంలోని మామిడి తోటలో సిద్ధమైన బరులు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): విజయవాడ రూరల్ మండలం కొత్తూరు తాడేపల్లి గ్రామంలో సంకాంత్రి కోడి పందేల వ్యవహారంలో అధికార టీడీపీలోని రెండు వర్గాలు మా మాటే చెల్లాలంటూ పట్టుబడుతున్నాయి. గ్రామంలో కోడి పందేలు నిర్వహించేందుకు వీల్లేదంటూ ఒక వర్గం, ఎట్టి పరిస్థితుల్లోనూ పందేలు వేసి తీరాల్సిందేనంటూ మరో వర్గం పట్టుబట్టి ఎవరికి వారు తగ్గేదేలే అంటున్నారు. పందేల వలన గ్రామంలో ప్రశాంత వాతావరణం దెబ్బతింటోందని, శాంతిభద్రతలకు విఘాతం కలుగుతోందని ఒక వర్గం కోర్టును ఆశ్రయించగా.. మరో వర్గం ఇప్పటికే బరులు సిద్ధం చేసింది. ఇదే విషయంపై నియోజకవర్గ ప్రజాప్రతినిధి వద్ద రెండు పర్యాయాలు పంచాయతీ జరిగింది.

ఇక్కడ రెండు గ్రూపులు రెండు వేర్వేరు సామాజిక వర్గాలకు చెందిన వారు కావడంతో ఆ ప్రజాప్రతినిధి గ్రామంలో పందేలు వేయాల్సిందేనని పట్టుబడుతున్న సొంత సామాజిక వర్గం వైపు మొగ్గు చూపినట్లు సమాచారం. పందేలు వేయడానికి వీల్లేదంటున్న మరో సామాజిక వర్గానికి చెందిన వారు కోర్టులో కేసు వేశారు. దీనిపై శుక్రవారం హైకోర్టు జిల్లా కలెక్టర్, కమిషనర్ ఆఫ్ పోలీసులకు సూచనలు చేసింది. 2014, 2016లో ప్రజా ప్రయోజన వ్యాజ్యంలో ఇచ్చిన తీర్పును అమలు చేయాలని తీర్పులో పేర్కొంది.

బరులకు తాడేపల్లి మామిడి తోటలో ముమ్మర ఏర్పాట్లు..

తాడేపల్లిలోని ఓ రైతుకు చెందిన మామిడి తోటలో టీడీపీ నేతలు బరులు సిద్ధం చేశారు. పేకాట, గుండాట, కోడి పందేలు నిర్వహించేందుకు వీలుగా మైదానాన్ని ఏర్పాటు చేశారు. విజయవాడ సెంట్రల్‌కు చెందిన ప్రజాప్రతినిధి అనుచరుడు, గొల్లపూడి గ్రామానికి చెందిన చోటా నాయకుడు, ఇబ్రహీంపట్నానికి చెందిన నాయకుడు తెరవెనుక ఉండి పందేల నిర్వహణ వ్యవహారాలు నడుపుతున్నట్లు సమాచారం. కొత్తూరు తాడేపల్లి గ్రామ స్థాయి నేతకు లక్షల్లో ముట్టజెప్పినట్లు తెలిసింది.

పీజీ సెంటర్‌లో సంక్రాంతి సంబరాలు

నూజివీడు: కృష్ణా విశ్వవిద్యాలయం పరిధిలోని డాక్టర్ ఎంఆర్‌ఏఆర్ కాలేజ్ ఆఫ్ పీజీ స్టడీస్‌లో శుక్రవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. పీజీ సెంటర్ ఆవరణను రంగవల్లులతో ముస్తాబు చేశారు. భోగిమంటలు, గంగిరెద్దుల విన్యాసాలతో సంక్రాంతి ఇనుమడించింది. ప్రిన్సిపాల్ డాక్టర్ నవీన లావణ్యలత, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

వ్యాపార, వాణిజ్య కేంద్రంగా తిరువూరు

తిరువూరు: ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాలకు సరిహద్దులో ఉన్న తిరువూరు పట్టణం ప్రముఖ వ్యాపార కూడలిగా విరాజిల్లుతోంది. వస్త్ర వ్యాపారంతో పాటు రెడీమేడ్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ దుకాణాలు, షాపింగ్‌మాల్స్, సూపర్‌మార్కెట్ల ఏర్పాటుతో తిరువూరు పట్టణం కొత్త రూపు సంతరించుకుంటోంది. రెవెన్యూ డివిజన్‌గా కూడా ఉన్న తిరువూరుకు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే కొనుగోలుదారులతో సందడి కనిపిస్తోంది. చీరాల సెంటర్, గణేష్ సెంటర్, బోస్ సెంటర్లు వ్యాపార, వాణిజ్య కూడళ్లుగా రద్దీగా ఉంటున్నాయి. ట్రాక్టర్లు, వ్యవసాయ యంత్రపరికరాల తయారీకి కూడా తిరువూరు ప్రఖ్యాతి గాంచింది.

కేజీ నుంచి పీజీ వరకు..

గతంలో ఉన్నత విద్య కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లే విద్యార్థులకు తిరువూరులోనే అన్ని కోర్సులు అందుబాటులోకి వచ్చాయి. కేజీ నుంచి పీజీ వరకు, ఇంజినీరింగ్, పారా మెడికల్, బీఈడీ, డీఎడ్, పాలిటెక్నిక్ తదితర కోర్సులు చేసే విద్యార్థులకు ఇక్కడ విద్యాసంస్థలు స్వాగతం పలుకుతున్నాయి. పలు జిల్లాల నుంచి ఇంజినీరింగ్ చదివే విద్యార్థులు తిరువూరులోని శ్రీ వాహినీ ఇంజినీరింగ్ కళాశాలకు రావడంతో విద్యా కేంద్రంగా కూడా ప్రగతి సాధిస్తోంది.

విస్తరిస్తున్న రియల్ ఎస్టేట్ రంగం

నగర పంచాయతీగా ఉన్న తిరువూరులో జనాభా పెరుగుదలతో రియల్ ఎస్టేట్ రంగం విస్తరిస్తోంది. రియల్ ఎస్టేట్ వెంచర్లలో నివేశనస్థలాలకు డిమాండ్ ఏర్పడింది. సొంతింటి కల నెరవేర్చేందుకు రియల్టర్లు ఆకర్షణీయ స్కీములతో నివేశన స్థలాలను అందుబాటులోకి తెచ్చారు. ప్రవాసాంధ్రులు ఎక్కువగా నివేశన స్థలాలను కొనుగోలు చేస్తుండటంతో భూముల ధరలు ఊపందుకున్నాయి.

వైద్యరంగంలోనూ ముందుకు..

స్పెషలిస్టు వైద్యులు తిరువూరులో పలు నర్సింగ్ హోంలను ఏర్పాటు చేయడంతో విజయవాడ, ఖమ్మం వంటి దూరప్రాంతాలకు వెళ్లవలసిన అవసరం లేదు. ఆర్థోపెడిక్, ఈఎన్‌టీ, కార్డియాలజీ, పీడియాట్రీషియన్, ఆప్తమాలజీ, గైనకాలజీ వైద్యులు తిరువూరులోనే అధునాతన వైద్య పరికరాలతో వైద్య సేవలందిస్తుండటంతో రోగులకు వ్యయప్రయాసలు తప్పాయి.

షాపింగ్ మాల్స్ రాక..

స్థానిక దుకాణాలతో పాటు ప్రధాన నగరాల్లోని షాపింగ్ మాల్స్ శాఖలను తిరువూరులో ఏర్పాటు చేస్తున్నారు. ఆకృతి, జీమెన్, విజయ్ డిజిటల్, రిలయన్స్ మార్టు, వైష్ణవి, మోర్ సూపర్‌మార్కెట్ల రాకతో యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడటంతో పాటు వినియోగదారులు నాణ్యమైన వస్తువులను కొనుగోలు చేసేందుకు వీలు కలుగుతోంది.


తిరువూరులోని వ్యాపార కూడలి చీరాల సెంటర్



తిరువూరులోని ఆకృతి షాపింగ్ మాల్



తిరువూరులోని జీమెన్ వస్త్ర దుకాణం



తిరువూరులోని విజయ్ డిజిటల్

విద్యాపరంగా అభివృద్ధి

తిరువూరు పట్టణంలో విద్యా సంస్థలు నాణ్యమైన విద్యనందిస్తున్నాయి. ఇంజినీరింగ్, పీజీ తదితర కోర్సులు చదివే విద్యార్థులు గతంలో దూరప్రాంతాలకు వెళ్లేవారు. ఇప్పుడా ఇబ్బందులు తప్పాయి. ప్రభుత్వం పాలిటెక్నిక్ కళాశాల, పీజీ సెంటర్ ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందించాలి.

– రేపాక రఘునందన్, విశ్రాంత ఉపాధ్యాయుడు, తిరువూరు



తిరువూరు పట్టణంలోని బాలాజీ టీవీఎస్ షోరూం

వ్యాపార కేంద్రమైంది

ప్రధాన పట్టణాల నుంచి షాపింగ్‌మాల్స్, పెద్ద దుకాణాలు తమ శాఖలను తిరువూరులో ఏర్పాటు చేయడంతో వినియోగదారులకు కావలసిన అన్ని వస్తువులూ అందుతున్నాయి. వివాహాది శుభకార్యాలకు దూరప్రాంతాలకు వెళ్లి వస్త్రాలు, రెడీమేడ్ దుస్తులు తెచ్చుకోకుండా ఇక్కడే లభ్యమవుతున్నాయి.

– ఐవీకే కిశోర్, తిరువూరు

విద్యుత్ విజిలెన్స్ దాడులు

మైలవరం: గణపవరంలో శుక్రవారం విద్యుత్ విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. విద్యుత్ చౌర్యానికి పాల్పడిన వారి నుంచి రూ.5,58,000 జరిమానా విధించి వసూలు చేశారు. మైలవరం ఎలక్ట్రిసిటీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో డీఈఈ సుధాకర్ మాట్లాడుతూ గణపవరం విద్యుత్ వినియోగదారులు, గృహాలు, వాణిజ్య సముదాయాలపై విజిలెన్స్ ఈఈ కె. వెంకటేశ్వర్లు, ఎం. వసంతరావు, ఈఈ విజయవాడ రూరల్ ఆధ్వర్యంలో అధికారులు 40 బృందాలుగా ఏర్పడి 2,295 గృహ సర్వీసులు, 421 వాణిజ్య సముదాయాల సర్వీసులు తనిఖీ చేశారన్నారు. వాటిలో 245 సర్వీస్‌లకు అదనపు లోడు 279 కేడబ్ల్యూ వినియోగించడంతో జరిమానా విధించామని చెప్పారు.

సాగర్ నీరు విడుదల

మైలవరం: మైలవరం మండలం మొర్సుమల్లి గ్రామంలోని సాగర్ కాలువ మైలవరం బ్రాంచ్ కెనాల్ నుంచి చెవుటూరు మేజర్ కెనాల్‌కు 100 క్యూసెక్కుల సాగర్ జలాలను శుక్రవారం విడుదల చేశారు. ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ ఆదేశాల మేరకు మైలవరం టీడీపీ కార్యాలయ ఇన్‌చార్జి నాగమల్లేశ్వరరావు, నీటి సంఘం అధ్యక్షులు బొందలపాటి సుధాకరరావు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల నిరశన



కొండపల్లి(ఇబ్రహీంపట్నం): సమ్మె కాలపు హామీలు అమలు చేయాలని కొండపల్లి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు మున్సిపల్ కార్యాలయం వద్ద శుక్రవారం ఒక రోజు నిరాహార దీక్ష చేపట్టారు. సీఐటీయూ పట్టణ కార్యదర్శి ఎం.మహేష్ మాట్లాడుతూ గత ఏడాది డిసెంబర్‌లో చేపట్టిన సమ్మెకు సంబంధించి గత ప్రభుత్వం వేతనాలు పెంచినప్పటికీ మిగిలిన హామీలు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు, ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

● భక్తిశ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి పూజలు



నెమలిలో ఉత్తరద్వారం నుంచి దర్శనం ఇచ్చిన వేణుగోపాలస్వామి



ఉత్తర ద్వారంలో దర్శనమిచ్చిన శోభనాచల వ్యాఘ్రలక్ష్మీ నరసింహుడు



గంపలగూడెం సీతారామచంద్రస్వామి ఆలయంలో స్వామి దర్శనం కోసం బారులు తీరిన భక్తులు



నూజివీడులోని వేంకటేశ్వరస్వామి కోవెల వద్ద బారులు తీరిన భక్తులు



తిరువూరులో ఉత్తర ద్వార దర్శనం చేసుకుంటున్న భక్తులు



తూర్పు ఇబ్రహీంపట్నం రామాలయం వద్ద పూజలు చేస్తున్న భక్తులు



విస్సన్నపేటలో పూజలు

ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని తిరువూరు, మైలవరం, నూజివీడు నియోజకవర్గ ప్రజలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. తెల్లవారుఝాము నుంచే దేవాలయాల్లో ఉత్తర ద్వారదర్శనం కోసం భక్తులు బారులు తీరారు. ఆలయాల్లో విష్ణు సహస్ర నామ పారాయణం, లలిత సహస్రనామ పారాయణం, విశేష పూజలు జరిగాయి. పలు దేవాలయాల్లోని ఉత్సవ మూర్తులను గరుడవాహనంపై ఉంచి నగరోత్సవం జరిపారు. దేవాలయాల్లో భక్తులకు అసౌకర్యం కలుగకుండా తిరువూరు గ్రూపు దేవాలయాల అధికారులు ఏర్పాట్లు చేశారు.

– తిరువూరు/మైలవరం/నూజివీడు

సెయింట్ మేరీస్‌లో సంక్రాంతి సంబరాలు

మైలవరం: మైలవరం సెయింట్ మేరీస్ హైస్కూల్‌లో సంక్రాంతి సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో భోగి మంటలు వేసి, పిండి వంటలు చేశారు. బొమ్మల కొలువు ఆకట్టుకుంది. సంస్కృతి సంప్రదాయాలు ఉట్టి పడేలా చిన్నారుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగాఎంఈఓ ఎల్. బాలును పాఠశాల యాజమాన్యం, సిబ్బంది ఘనంగా సన్మానించారు. మైలవరం వివేకానంద హైస్కూల్‌లో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు భోగి మంటలు వేసి, వివిధ వేషధారణలతో ఆకట్టుకున్నారు.



మైలవరం వివేకానంద హైస్కూల్‌లో సంక్రాంతి సంబరాలు

మహిళలకు ముగ్గుల పోటీలు

తిరువూరు: స్థానిక జగన్నాథపురం కాలనీలో శుక్రవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. లెమన్ అండ్ స్పూన్, బకెట్లో బాల్ వేయడం వంటి పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. వార్డు కౌన్సిలర్ సత్యవతి, ఐద్వా ప్రతినిధులు పాల్గొన్నారు.

నివేశన స్థలాలివ్వాలని ధర్నా

తిరువూరు: కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదలందరికీ నివేశన స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ తిరువూరు తహసీల్దారు కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. తహసీల్దారుకు వినతి పత్రం అందజేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తూము కృష్ణయ్య, నాయకులు చిలుకూరి వెంకటేశ్వరరావు, నాగులుమీరా పాల్గొన్నారు.

న్యాయవాదుల డైరీ ఆవిష్కరణ

తిరువూరు: ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్లను శుక్రవారం తిరువూరు బార్ అసోసియేషన్‌లో ఆవిష్కరించారు. ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ జాతీయ కార్యదర్శి చలసాని అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ తిరువూరు శాఖ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

కె.తాడేపల్లిలో కోడి పందేల పంచాయితీ

- సొంత సామాజిక వర్గం వైపు ప్రజాప్రతినిధి
- కోర్టును ఆశ్రయించిన మరో వర్గం
- పందేల నిర్వహణకు సిద్ధమైన బరులు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): విజయవాడ రూరల్ మండలం కొత్తూరు తాడేపల్లి గ్రామంలో సంక్రాంతి కోడి పందేల వ్యవహారంలో అధికార టీడీపీలోని రెండు వర్గాలు మా మాటే చెల్లాలంటూ పట్టుబడుతున్నాయి. గ్రామంలో కోడి పందేలు నిర్వహించేందుకు వీల్లేదంటూ ఒక వర్గం, ఎట్టి పరిస్థితుల్లోనూ పందేలు వేసి తీరాల్సిందేనంటూ మరో వర్గం పట్టుబట్టి ఎవరికి వారు తగ్గేదేలే అంటున్నారు. పందేల వలన గ్రామంలో ప్రశాంత వాతావరణం దెబ్బతింటోందని, శాంతిభద్రతలకు విఘాతం కలుగుతోందని ఒక వర్గం కోర్టును ఆశ్రయించగా.. మరో వర్గం ఇప్పటికే బరులు సిద్ధం చేసింది. ఇదే విషయంపై నియోజకవర్గ ప్రజాప్రతినిధి వద్ద రెండు పర్యాయాలు పంచాయతీ జరిగింది. ఇక్కడ రెండు గ్రూపులు రెండు వేర్వేరు సామాజిక వర్గాలకు చెందిన వారు కావడంతో ఆ ప్రజాప్రతినిధి గ్రామంలో పందేలు వేయాల్సిందేనని పట్టుబడుతున్న సొంత సామాజిక వర్గం వైపు మొగ్గు చూపినట్లు సమాచారం. పందేలు వేయడానికి వీల్లేదంటున్న మరో సామాజిక వర్గానికి చెందిన వారు కోర్టులో కేసు వేశారు. దీనిపై శుక్రవారం హైకోర్టు జిల్లా కలెక్టర్, కమిషనర్ ఆఫ్ పోలీసులకు సూచనలు చేసింది. 2014, 2016లో ప్రజా ప్రయోజన వ్యాజ్యంలో ఇచ్చిన తీర్పును అమలు చేయాలని తీర్పులో పేర్కొంది.



కొత్తూరు తాడేపల్లి సమీపంలోని మామిడి తోటలు సిద్ధమైన బరులు

బరులకు తాడేపల్లి మామిడి తోటలో ముమ్మర ఏర్పాట్లు..

తాడేపల్లిలోని ఓ రైతుకు చెందిన మామిడి తోటలో టీడీపీ నేతలు బరులు సిద్ధం చేశారు. పేకాట, గుండాట, కోడి పందేలు నిర్వహించేందుకు వీలుగా మైదానాన్ని ఏర్పాటు చేశారు. విజయవాడ సెంట్రల్‌కు చెందిన ప్రజాప్రతినిధి అనుచరుడు, గొల్లపూడి గ్రామానికి చెందిన చోటా నాయకుడు, ఇబ్రహీంపట్నానికి చెందిన నాయకుడు తెరవెనుక ఉండి పందేల నిర్వహణ వ్యవహారాలు నడుపుతున్నట్లు సమాచారం. కొత్తూరు తాడేపల్లి గ్రామ స్థాయి నేతకు లక్షల్లో ముట్టజెప్పినట్లు తెలిసింది.

కోడి పందేలకు అనుమతులు లేవు

ఇబ్రహీంపట్నం: సంప్రదాయం ముసుగులో కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని విజయవాడ ఏడీసీపీ జి. రామకృష్ణ అన్నారు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోడిపందేల నిర్వాహణకు ఎలాంటి అనుమతులు లేవని చెప్పారు. వెస్ట్ జోన్ ఏసీపీ దుర్గారావు పాల్గొన్నారు.

మైలవరం: కోడి పందేలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ అబ్దుల్ దరియా హెచ్చరించారు. మైలవరం తహసీల్దార్ కార్యాలయంలో మండల స్థాయి కమిటీ సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ పలు సూచనలు చేశారు.

బరుల తొలగింపులో పక్షపాత వైఖరి

తిరువూరు: సంక్రాంతి పేరుతో తిరువూరు మండలంలో జూదాల నిర్వహణకు జరుగుతున్న ఏర్పాట్లను అడ్డుకోవడంలో పోలీసులు పక్షపాత వైఖరి అవలంభిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. మండలంలోని అక్కపాలెం, రాజుపేటలలో కోడిపందూల బరులను ధ్వంసం చేసినట్లు ప్రకటించిన పోలీసులు కాకర్ల, మల్లేల గ్రామాల్లో పెద్దఎత్తున ఏర్పాటు చేస్తున్న బరుల వైపు కన్నెత్తి చూడట్లేదని విమర్శలు వస్తున్నాయి. జూదాల నిరోధానికి తహసీల్దారు ఆధ్వర్యంలో పలు శాఖల అధికారులతో ఏర్పాటైన కమిటీ ఉదాసీనత కారణంగానే జూదాలకు ఏర్పాట్లు జరుగుతున్నాయని సామాజిక కార్యకర్తలు చెబుతున్నారు.

నగర పంచాయతీ కార్మికుల ధర్నా

తిరువూరు: సమస్యల పరిష్కారాన్ని కోరుతూ తిరువూరు నగర పంచాయతీ కార్యాలయం ఎదుట కార్మికులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. గత ఏడాది డిసెంబర్‌లో చేసిన సమ్మె కాలపు హామీలు అమలు చేయాలని, వేతనాల పెంపుదల, సెలవుల మంజూరు, మరణించిన కార్మికులకు మట్టిఖర్చులు తదితర అంశాలపై తగిన ఉత్తర్వులు జారీ చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి బి వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. నగర పంచాయతీ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు.

వ్యాపార, వాణిజ్య కేంద్రంగా తిరువూరు

తిరువూరు: ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాలకు సరిహద్దులో ఉన్న తిరువూరు పట్టణం ప్రముఖ వ్యాపార కూడలిగా విరాజిల్లుతోంది. వస్త్ర వ్యాపారంతో పాటు రెడీమేడ్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ దుకాణాలు, షాపింగ్‌మాల్స్, సూపర్‌మార్కెట్ల ఏర్పాటుతో తిరువూరు పట్టణం కొత్త రూపు సంతరించుకుంటోంది. రెవెన్యూ డివిజన్‌గా కూడా ఉన్న తిరువూరుకు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే కొనుగోలుదారులతో సందడి కనిపిస్తోంది. చీరాల సెంటర్, గణేష్ సెంటర్, బోస్ సెంటర్లు వ్యాపార, వాణిజ్య కూడళ్లుగా రద్దీగా ఉంటున్నాయి. ట్రాక్టర్లు, వ్యవసాయ యంత్రపరికరాల తయారీకి కూడా తిరువూరు ప్రఖ్యాతి గాంచింది.

కేజీ నుంచి పీజీ వరకు..

గతంలో ఉన్నత విద్య కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లే విద్యార్థులకు తిరువూరులోనే అన్ని కోర్సులు అందుబాటులోకి వచ్చాయి. కేజీ నుంచి పీజీ వరకు, ఇంజినీరింగ్, పారా మెడికల్, బీఈడీ, డీఎడ్, పాలిటెక్నిక్ తదితర కోర్సులు చేసే విద్యార్థులకు ఇక్కడ విద్యాసంస్థలు స్వాగతం పలుకుతున్నాయి. పలు జిల్లాల నుంచి ఇంజినీరింగ్ చదివే విద్యార్థులు తిరువూరులోని శ్రీ వాహినీ ఇంజినీరింగ్ కళాశాలకు రావడంతో విద్యా కేంద్రంగా కూడా ప్రగతి సాధిస్తోంది.

విస్తరిస్తున్న రియల్ ఎస్టేట్ రంగం

నగర పంచాయతీగా ఉన్న తిరువూరులో జనాభా పెరుగుదలతో రియల్ ఎస్టేట్ రంగం విస్తరిస్తోంది. రియల్ ఎస్టేట్ వెంచర్లలో నివేశనస్థలాలకు డిమాండ్ ఏర్పడింది. సొంతింటి కల నెరవేర్చేందుకు రియల్టర్లు ఆకర్షణీయ స్కీములతో నివేశన స్థలాలను అందుబాటులోకి తెచ్చారు. ప్రవాసాంధ్రులు ఎక్కువగా నివేశన స్థలాలను కొనుగోలు చేస్తుండటంతో భూముల ధరలు ఊపందుకున్నాయి.



తిరువూరులోని వ్యాపార కూడలి చీరాల సెంటర్

వైద్యరంగంలోనూ ముందుకు..

స్పెషలిస్టు వైద్యులు తిరువూరులో పలు నర్సింగ్ హోంలను ఏర్పాటు చేయడంతో విజయవాడ, ఖమ్మం వంటి దూరప్రాంతాలకు వెళ్లవలసిన అవసరం లేదు. ఆర్థోపెడిక్, ఈఎన్‌టీ, కార్డియాలజీ, పీడియాట్రీషియన్, ఆప్తమాలజీ, గైనకాలజీ వైద్యులు తిరువూరులోనే అధునాతన వైద్య పరికరాలతో వైద్య సేవలందిస్తుండటంతో రోగులకు వ్యయప్రయాసలు తప్పాయి.

షాపింగ్ మాల్స్ రాక..

స్థానిక దుకాణాలతో పాటు ప్రధాన నగరాల్లోని షాపింగ్ మాల్స్ శాఖలను తిరువూరులో ఏర్పాటు చేస్తున్నారు. ఆకృతి, జీమెన్, విజయ్ డిజిటల్, రిలయన్స్ మార్టు, వైష్ణవి, మోర్ సూపర్‌మార్కెట్ల రాకతో యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పడటంతో పాటు వినియోగదారులు నాణ్యమైన వస్తువులను కొనుగోలు చేసేందుకు వీలు కలుగుతోంది.



తిరువూరులోని ఆకృతి షాపింగ్ మాల్



తిరువూరులోని జీమెన్ వస్త్ర దుకాణం



తిరువూరులోని విజయ్ డిజిటల్

విద్యాపరంగా అభివృద్ధి

తిరువూరు పట్టణంలో విద్యా సంస్థలు నాణ్యమైన విద్యనందిస్తున్నాయి. ఇంజినీరింగ్, పీజీ తదితర కోర్సులు చదివే విద్యార్థులు గతంలో దూరప్రాంతాలకు వెళ్లేవారు. ఇప్పుడా ఇబ్బందులు తప్పాయి. ప్రభుత్వం పాలిటెక్నిక్ కళాశాల, పీజీ సెంటర్ ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందించాలి.

– రేపాక రఘునందన్, విశ్రాంత ఉపాధ్యాయుడు, తిరువూరు



తిరువూరు పట్టణంలోని బాలాజీ టీవీఎస్ షోరూం

వ్యాపార కేంద్రమైంది

ప్రధాన పట్టణాల నుంచి షాపింగ్‌మాల్స్, పెద్ద దుకాణాలు తమ శాఖలను తిరువూరులో ఏర్పాటు చేయడంతో వినియోగదారులకు కావలసిన అన్ని వస్తువులూ అందుతున్నాయి. వివాహాది శుభకార్యాలకు దూరప్రాంతాలకు వెళ్లి వస్త్రాలు, రెడీమేడ్ దుస్తులు తెచ్చుకోకుండా ఇక్కడే లభ్యమవుతున్నాయి.

– ఐవీకే కిశోర్, తిరువూరు